ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి : కలెక్టర్

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

సూర్యాపేట, జనవరి 30: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లాలోని ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా అధికారులతో వెబ్‌ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జనవరి 29 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని, అప్పటి వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, డీపీఓ నారాయణరెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సొమ్ము స్వాహా !

- వీఓఏ చేతివాటం
- రూ.30 లక్షలు గోల్‌మాల్ చేసినట్లు సభ్యుల ఆరోపణ

మఠంపల్లి, జనవరి 30: మహిళా సంఘాల సొమ్మును ఓ వీఓఏ స్వాహా చేసిన విషయం మండలంలోని చౌటపల్లిలో వెలుగులోకి వచ్చింది. మహిళా సంఘాల సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లి గ్రామానికి చెందిఏ వీఓఏ నాగమణి 23 సంఘాలకు సుమారు రూ.1.50 కోట్లు బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పించింది. తిరిగి మహిళా సంఘాల సభ్యులు నెలకు కొంత మొత్తంలో బ్యాంక్‌లో చెల్లించేందుకు వీఓఏకు డబ్బులు ఇచ్చేవారు. అయితే, అందులో కొంతమేర సొంత ఖర్చులకు ఉపయోగించుకుంటూ వస్తున్నది. దాదాపు 6 నెలలుగా ఇదే విధంగా జరుగుతుండగా ఇటీవల అనుమానం వచ్చిన కొందరు సభ్యులు బ్యాంక్‌లో సంప్రదించడంతో వీఓఏ బాగోతం బయటపడింది. సుమారు రూ.30 లక్షల వరకు సొంత ఖర్చులకు ఉపయోగించినట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు గత రెండు రోజులుగా ఈ విషయంపై వీఓఏ ఇంటికి వెళ్లి పెద్దల సమక్షంలో పంచాయితీ జరిపినట్లు సమాచారం. ఈ విషయంపై సంఘ బంధాల అసిస్టెంట్ మేనేజర్ శైలజ మాట్లాడుతూ.. గురువారం వీఓఏని విచారించగా 13 సంఘాలకు సంబంధించి రూ.13.99 లక్షలు వాడుకున్నట్లు తెలిసిందని, మిగతా సంఘాలకు సంబంధించి నేడు విచారించనున్నట్లు వివరించారు. ఏపీఎం సౌజన్యను వివరణ కోరగా.. వీఓఏ అవకతవకలకు పాల్పడిన విషయం వాస్తవమేనని, దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శైలజ, సీసీ నర్సయ్య విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయామని రైతుల ఆందోళన

విత్తన కంపెనీ ఎదుట ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు అరవింద్

గరిడేపల్లి, జనవరి 30: నకలీ విత్తనాలతో నష్టపోయామని మండల పరిధి గడ్డిపల్లిలోని ఒక సీడ్స్ కంపెనీ ఎదుట పలువురు రైతులు గురువారం ఆందోళన చేశారు. గడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు రేగట్టి అరవింద్ మునగాల మండలం తాడువాయి సమీపంలోని వెంకటాపురం గ్రామంలో 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. గడ్డిపల్లిలోని ఒక సీడ్స్ కంపెనీలో విత్తనాలు కొనుగోలు చేసి వరి సాగు చేశాడు. 50, 60 రోజులకే పొలం ఈనుతుండడంతో సరైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని గురువారం విత్తన కంపెనీ ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేశాడు. కంపెనీ యాజమాన్యం నకిలీ విత్తనాలు అంటగట్టారని, తమకు న్యాయం చేయాలని రైతు వాపోయాడు. అదేవిధంగా పెన్‌పహాడ్ మండలం పొట్టపాడు, గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం, నేరేడుచర్ల మండలం జాన్‌పహాడ్‌కు చెందిన రైతులు కూడా నకిలీ విత్తనాలతో భారీగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. కాగా, గత ఖరీఫ్‌లో ఏపీలోని బలుసుపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు అమ్మనబోయిన నవీన్ కూడా ఇదే సీడ్ కంపెనీలో 8 ఎకరాలకు విత్తనాలు కొని నష్టపోయాడు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయాధికారి, వినియోగదారుల ఫోరంను సంప్రదిండి న్యాయం కోసం పోరాటం చేస్తూనే ఉన్నాడు.

జిల్లా వ్యవసాయాధికారి వివరణ..

వెంకటాపురంలో రైతు అరవింద్ సాగు చేసిన పొలాన్ని గురువారం పరిశీలించినట్లు జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నకిలీ విత్తనాలని తేలితే కంపెనీపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహాత్మాగాంధీకి నివాళి

సూర్యాపేట టౌన్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

సూర్యాపేట, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా గురువారం అధికారులు, విద్యార్థులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు ఘన నివాళులర్పించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మాగాంధీకి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నివాళులర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్మ్డ్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. నేరేడుచర్లలో వాసవీ, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో, కోదాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో, సూర్యాపేటలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో, పాలకవీడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

'పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశు వైద్యాధికారి

మేళ్లచెర్వు, జనవరి 30: ఉచిత పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక మైహోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని వేపలమాధవరం గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్తమ్‌సింగ్, మాజీ సర్పంచులు సునీతాబాలరాజు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరావు, కార్యదర్శి గురవారెడ్డి, పరిశ్రమ జీఎంలు నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేసిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మఠంపల్లిలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తుంగతుర్తి, జనవరి 30: మోసపూరిత హామీలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకుంటున్నా.. 420 హామీలను పూర్తి చేయకపోవడంపై మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలను అమలు చేసే బుద్ధిని ప్రసాదించాలని గాంధీజీని వేడుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు, రైతులకు, మహిళలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణ మాఫీపై రోజుకో మాట చెప్పి కాలాయాపన చేస్తుందని, మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఆర్థిక సాయం ఊసేలేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంత రైతాంగానికి కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు నీళ్లు అందించి సస్యశ్యామలం చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక పంటకు కూడా నీళ్లు అందించాలనే సోయి లేకుండా పోయిందన్నారు. పొలాలను ఎండబెట్టడంతో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేసే పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ , అక్రమ కేసులు పెడుతూ ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజల మధ్యకు వచ్చి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఓ టీ స్టాల్ వద్ద టీ తాగారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, రైతుబంధు సమితి మాజీ కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, రఘునందన్‌రెడ్డి, ఉప్పలయ్య, మున్నా మల్లయ్య, గుండగాని సోమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, దొంగరి శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, తునికి సాయిలు, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, గోపగాని శ్రీను, సాయికిరణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: సూర్యాపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ ఉప్పల లలితాదేవి, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి కృపాకర్, బత్తుల రమేశ్, చింతలపాటి భరత్ మహజన్, యడ్ల శ్రీనివాస్‌రెడ్డి, తూడి నర్సింహారావు, ఎస్‌కే.రఫీ, ఈదుల యాదగిరి, దేవత్ కిషన్, సల్మా మస్తాన్, కరుణశ్రీ పాల్గొన్నారు.

మఠంపల్లి: మఠంపల్లిలో చేపట్టిన కార్యక్రమంలో నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, అశోక్‌నాయక్, కుందూరు వెంకటరెడ్డి, కొమ్ము సైదులు, రామచంద్రయ్య, కొండేటి సుధాకర్‌రెడ్డి, యల్లావుల నాగయ్య, చల్ల వీరబాబు, పోతబత్తిని శ్రీనివాస్, రాధాకృష్ణ, చింతల రామకోటి పాల్గొన్నారు.

గరిడేపల్లి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గరిడేపల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, రైతు సమితి మాజీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రాంసైదులు, ఉపాధ్యక్షుడు పెండెం వెంకటరాములు, మాజీ సర్పంచ్ బాణోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునగాల: మండలం కేంద్రంలోని పద్మావతి మహిళా పార్కులో ఉన్న గాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేశ్, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ. తొగరు సీతారాములు, నాయకులు వెంకట్‌రెడ్డి, ఉడుం కృష్ణ, నాగిరెడ్డి, రామయ్య, శ్రీనివాసరావు, సత్యనారాయణ తదితరులు వినతిపత్రం అందజేశారు.

కోదాడ: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్, సీనియర్ నాయకుడు పైడిపల్లి సత్యబాబు ఆధ్వర్యంలో కోదాడలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు సుందర్‌బాబు, కందుల చంద్రశేఖర్, ఇమ్రాన్, సంపెట ఉపేందర్‌గౌడ్, సాధిక్, భాగ్యమ్మ, శ్రీనివాస్, అబూబకర్, నాగరాజు, షాకీర్, కుడుముల సైదులు, శివాజీ, శ్రీకాంత్, మౌలానా, అభి పాల్గొన్నారు.

కోదాడ రూరల్: మండలంలోని కాపుగల్లులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మండల సమన్వయ కమిటీ సభ్యుడు జమ్ములముడి నారాయణరావు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు, మాజీ సర్పంచ్ పొట్ట విజయకిరణ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేశ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జిల్లా బోసుబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు బాలేబోయిన పాపారావు, నాయకులు జిల్లా నాగేశ్వరరావు, చెరుకుపల్లి వెంకటరత్నం, ఓర్సు గోపి, విజయ్‌కుమార్, జిల్లా శ్రీనివాసరావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెం: బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ ఆధ్వర్యంలో నడిగూడెంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. నాయకులు దున్నా సుధాకర్, నూనె నాగన్న, బొల్లం శ్రీనివాస్, వందనపు మోహన్‌రావు, అప్పారావు, రమణ, చిన్నులు, రవి, ప్రవీణ్, గౌస్, వీరబాబు, మురళీకృష్ణ, ఎల్లేశ్, వీరస్వామి, సైదులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్, నవీ న్, రాజేశ్, హుస్సేన్, రాములు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, నాయకులు మధిర సత్యనారాయణ రెడ్డి, కొత్తమద్ది వెంకటరెడ్డి, రాంకోటిరెడ్డి, మైబల్లీ, శ్రీనివాస్, శంభిరెడ్డి, సైదిరెడ్డి, వెంకటరంగారెడ్డి, తిరుపతి, శీను, మధు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, నాయకులు కేఎల్ఎన్.రెడ్డి, ములకలపల్లి రాంబాబు, నరసింహారావు, రాము, సత్యనారాయణ, అంజి, శ్రీనివాసచారి, రఫీ, రామకృష్ణ, అఖిల్, నాగరాజు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: లింగగిరి గ్రామంలో గాంధీ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి వినతిపత్రం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి అబ్బుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ, కీత జయమ్మ ధనమూర్తి, గల్లా సైదులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, కాసర్ల నాగేశ్వరరావు, మేడి రాము, లక్ష్మణ్, దావీదు, సుందర్‌రావు, సత్యనారాయణ, ఇస్మాయిల్, కృష్ణ పాల్గొన్నారు.

పాలకవీడులో..

చిలుకూరు: చిలుకూరులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గ్రామ కార్యదర్శి అల్లీ ఉపేందర్, మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, నాయకులు షేక్ పాషా, అమరగాని లింగరాజు, రఫి, చిలువేరు నర్సయ్య, మాదవరపు శ్రీను, ఓబులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన వారిలో మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, నాయకులు మంద నాగయ్య, నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, మహబూబ్ అలీ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

మునగాలలో..

నేరేడుచర్లలో..

హుజూర్‌నగర్‌లో..

చింతలపాలెంలో..

నడిగూడెంలో..

కోదాడ రూరల్: కాపుగల్లులో..

హుజూర్‌నగర్ రూరల్: వినతిపత్రం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి

చిలుకూరులో..

తాటిచెట్టు నుంచి పడి గీత కార్మికుడు మృతి

తుంగతుర్తి, జనవరి 30: తాటిచెట్టు నుంచి కిందపడి గీత కార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తండ రాజయ్య (50) కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రాజయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె

'అంగన్‌వాడీలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి'

గరిడేపల్లి, జనవరి 30: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం గరిడేపల్లిలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.3 లక్షలు, ఆయాలకు రూ.2 లక్షలు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లోని వేతనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు సరిత, లక్ష్మి, పుష్పాంజలి, కుమారి, ఉష, సుహాసిని, నాగమణి, వెంకటమ్మ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కోదాడ రూరల్, జనవరి 30: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన హైమావతి బుధవారం మునగాల మండలం ఆకుపాముల గ్రామంలోని తన కుమారుడి ఇంటికి వెళ్లారు. అదే రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హైమావతి ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 5 తులాల బంగారం, రూ.30 వేల నగదు ఎత్తుకెళ్లారు. గురువారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

పేకాడుతున్న ముగ్గురి అరెస్ట్

గరిడేపల్లి, జనవరి 30: పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గురువారం తెల్లవారుజామున పేకాటాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి కత్తి సోమయ్య, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటి అంజయ్య అనే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.15 వేల నగదు, మూడు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురిపై కేసు

కోదాడ రూరల్, జనవరి 30: పట్టణ పరిధి కొమరబండ గ్రామంలో దేవపంగు సుధాకర్ అనే వ్యక్తిపై దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన నలుగురిపై గురువారం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఆదివారం సుధాకర్ గ్రామంలో పెద్ద మాదిగ ఎన్నిక ఉందంటూ డప్పుచాటింపు వేస్తుండగా, అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు నిన్ను ఎవరు చాటింపు వేయమన్నారంటూ తనపై దాడికి పాల్పడ్డారని బాధితుడి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

'గీత కార్మికులకు అధిక నిధులను కేటాయించాలి'

సూర్యాపేట టౌన్, జనవరి 30: గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులను కేటాయించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో సంఘం 2025 క్యాలెండర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం గీత వృత్తిని ప్రోత్సహించేందుకు రూ.1000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేగటి లింగయ్య, కొండ కోటయ్య, సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

నీటి సరఫరా లేక ఇబ్బందులు

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 30: లింగగిరి గ్రామంలోని ఎస్సీ కాలనీకి గత 15 రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గేట్‌వాల్వ్ సమస్య కారణంగా నీరు రావడం లేదని, అధికారులకు విన్నవించినా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు అలసత్వం వీడి నీటి సమస్య తీర్చాలని వేడుకుంటున్నారు.

'కుల దురహంకార హత్యలను ఖండించాలి'

సూర్యాపేట టౌన్, జనవరి 30: కుల దురహంకార హత్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.యేసురత్నం, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్ అన్నారు. సూర్యాపేటలో ఈ నెల 26న హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ బంటి కుటుంబాన్ని గురువారం వారు పరామర్శించి మాట్లాడారు. ఉప్పు శాంతికుమార్, కీర్తిబాబు, వల్లపట్ల వెంకన్న వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

నాగారం: సూర్యాపేట జిల్లా కేంద్రంలో పరువు హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిప్పలపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం నాగారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నేరేడుచర్ల, జనవరి 30: మండలంలోని జానల్‌దిన్నె గ్రామంలో రూ.7 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.కోటి మంజూరు

మేళ్లచెర్వు, జనవరి 30: మేళ్లచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి హామీ అవకతవకలపై ఫిర్యాదు

మేళ్లచెర్వు, జనవరి 30: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి తమకు అర్హత ఉన్నప్పటికీ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకల వల్ల లబ్ధి చేకూరలేదని మండల కేంద్రానికి చెందిన పలువురు ఎస్సీ కుటుంబాల వారు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC MEMO పోయినది

కుంచం సాయి, S/o. వెంకటయ్య, R/o. పడ్డెరగూడెం గ్రామం, నిడమనూరు (మం), నల్లగొండ జిల్లా అను నా యొక్క ఒరిజినల్ SSC Memo (Regester No.1227109654) పోయినది దొరికినవారు సంప్రదించగలరు. 9948148838.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్య